సత్యదేవ నర్సరీలో ఐసిఎఆర్ చైర్మన్

స్వాగతం పలుకుతున్న నర్సరీ యాజమాన్యం

ప్రజాశక్తి-కడియం

మండలంలోని కడియపులంక సత్యదేవ నర్సరీని ఐసిఎఆర్ (ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ ఫార్మ్ రీసెర్చ్) చైర్మన్ ఎన్.కుమార్ మరియు మెంబర్స్ వివిఎస్.కోరి కాంతిమంత్, ఎస్.జాకబ్ అన్నమలై తదితరులు సందర్శించారు. వారికి నర్సరీ అధినేత పుల్లా ఆంజనేయులు, ఆయన కుమారులు ఘన స్వాగతం పలికారు. వారితో మాట్లాడుతూ నర్సరీరంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను, కంపోస్టు మిషనరీ అందించే విషయములో మరియు అవకాడ ఫ్రూట్లో వివిధ రకాల ఉత్పత్తి విషయంలోనూ నర్సరీ రంగానికి వారు సహాయ సహకారాలు అందించాలని ఆంజనేయులు వారిని కోరారు.

చినుకు జాడేది

- నిప్పుల కొలిమిలా భానుని భగ భగలు
- గరిష్టంగా 44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

నైరుతి రుతుపవనాలు రాకకోసం పల్లెలతో పాటు పట్టణ వాసులు ఎదురు చూస్తున్నారు. భానుడి భగ భగలు రోజు రోజుకీనిప్పుల కొలిమిలా మారటమే ఈ దుస్థితికి కారణం. ఉదయం 10 గంటలు దాటితే ఠారెత్తిస్తున్నాయి. గత రెండేళ్లతో పోలిస్తే ఈ ఏడాది వేడి ఎక్కువగా ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. గత 15 రోజులుగా ఎండ తీవ్రత పెరిగింది. మధ్యాహ్న సమయంలో ఎండ వేడికి జనాలు బయటకు రావడం లేదు. ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు చెట్టు నీడను వెదుకుతున్నారు. వారం క్రితం గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఉమ్మడి జిల్లాలో 43.7 ఉండగా.. తాజాగా శుక్రవారం 44.8 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో రైతులు, కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. ఆరోగ్య సమస్యలతో విధులు నిర్వర్తిస్తున్నారు.

పట్టణ కేంద్రాల్లో ఖాళీగా దర్శనమిస్తున్న కూడళ్లు

రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో జిల్లాలోని ప్రముఖ పట్టణాలలోని కూడళ్లు మాధ్యాహ్నం వేళ నిర్మానుష్యంగా మారుతున్నాయి.

దేవిచౌక్ కూడలి వద్ద..

కంబాలి చెరువు సెంటర్ వద్ద..

ఎండల నుంచి కాసింత ఉపశమనం పొందేందుకు ప్రజలు శీతల పానియాల వైపు మొగ్గు చూపుతున్నారు. పండ్ల దుకాణాలు, కూల్ పాయింట్ల వద్ద రద్దీ పెరుగుతోంది. బత్తాయి, బొప్పాయి, అరటి, కర్బూజ, సపోట, మ్యాంగో, ఆపిల్ తదితర రసాల జ్యూస్ దుకాణాల్లో విక్రయిస్తున్నారు. కొన్ని పండ్ల రసాలకు గత ఏడాదితో పోలిస్తే రూ.5 నుంచి 10 వరకు పెరిగాయి. పండ్లు, పాలు, చక్కెర ధరలు పెరిగాయంటున్నారు. కొన్ని చోట్ల యజమానులు ప్రజలను ఆకర్షించేందుకు వివిధ రంగులతో లస్సీ, జ్యూస్‌లను సిద్ధం చేస్తున్నారు. చాలా మంది వేడిని తట్టుకోవడానికి లేత కొబ్బరినీరు, బాదంపాలు ఇష్టపడుతున్నారు. సాయంత్రం వేళల్లో డీహైడ్రేషన్‌ను నివారించేందుకు ఐస్‌క్రీమ్‌లు, శీతల పానీయాలను ఆస్వాదించే కస్టమర్లతో రెస్టారెంట్లు నిండిపోతున్నాయి.

జోరుగా శీతల పానీయాలు, కొబ్బరి బొండాల అమ్మకాలు

ఎండలు ముదరడంతో కొబ్బరిబొండాలు, పండ్ల, చెరుకు రసాలు, ఐస్‌క్రీమ్‌లు, పండ్ల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. శీతల పానీయాలు, వాటర్ ప్యాకెట్లు, బాటిళ్ళ కొనుగోళ్లు ఊపందుకున్నాయి. కోనసీమ బొండాలకు డిమాండ్ పెరిగింది. దీంతో కాయ నాణ్యతను బట్టి రూ.25 నుంచి రూ.35 వరకు కొబ్బరిబొం డం, రసాలను బట్టి రూ.20 నుంచి రూ.40 వరకు పండ్ల రసాలు విక్రయిస్తున్నారు. పుచ్చకాయల వ్యాపారం కూడా జోరుగా సాగుతోంది.

తిరుమలాయపాలెం ఘటనపై
మెజిస్టీరియల్ విచారణకు డిమాండ్

- 21న తిరుమలాయపాలెంకు రాజకీయ, దళిత సంఘాల భరోసా యాత్ర
- సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు అరుణ్, మధు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఇటీవల తిరుమలపాలెంలో జరిగిన ఘటనపై ప్రభుత్వం స్పందించి మేజిస్ట్రేట్ విచారణ చేయాలని , పోలీసులపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శిలు టి.అరుణ్, తాటిపాక మధు డిమాండ్ చేశారు. ఇటీవల గోకవరం మండలం తిరుమలపాలెంలో అంబేద్కర్ విగ్రహం తొలిగింపు ఘటనలో అర్ధరాత్రి దళితులపై దాడిచేయడం రక్షించ వలసిన పోలీసులు మహిళలు చిన్న పిల్లలు అని చూడకుండా చీరలు లాగేసి కొట్టడం దారుణమని సిపిఎం, సిపిఐ నాయకులు అన్నారు. శుక్రవారం ఉదయం సిపిఐ కార్యాలయములో వామపక్షాల సమావేశము నిర్వహించారు. జిల్లాలో జరుగుతున్న పలు ఘటనలు, అభివృద్ధి పేరుతో ప్రజా ప్రతినిధులు ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడం , గోదావరి చెంతనే వున్నా నగర వాసులకు మంచినీరు లేకపోవడం, పేపర్ మిల్ యాజమాన్య వైఖరి, కరెంట్ చార్జీలు పెరగడం తదితర అంశాలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించారు. ఈ సందర్భంగా వామపక్ష నాయకులూ మాట్లాడుతూ దళిత ఓట్లతో అధికారం లోకి వచ్చిన సిఎం నేడు ఆ దళితుల నే దాడులు చేస్తూ దళిత మేధావులను పిచోళ్లను చేస్తూ దళిత మరణాలకు కారణం అవుతున్నారని అన్నారు. తిరుమలపాలెం ఘటన ప్రజాస్వామ్యానికే మాయని మచ్చ అని అన్నారు. పోలీసుల దాడివల్ల అనేక మంది గాయపడ్డారని నలుగురు మహిళలు ఇప్పటికి ఆసుపత్రిలో వున్నారని అన్నారు. స్వయంగా ఎస్‌సి కమిషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ బాధితులు గోడు విన్నాక పోలీసులు రౌడీలా ప్రవర్తించారని చెప్పారంటే ఈ ఘటన ఎంత హేయంగా ఉందో అర్థం చేసుకోవచ్చున్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే ర రెండు వర్గాల శాంతి కమిటీ వేయాలని 5 రోజుల్లో దాడిలో పాల్గొన్న పోలీసుల ను అరెస్ట్ చేయాలనీ కోరారు. రేపు శనివారం జిల్లా కలెక్టర్ ను కలుస్తామన్నారు. 21 న తిరుమలపాలెంకు రాజకీయ, ప్రజాసంఘాల, దళిత సంఘాల నాయకుల అందరూ భరోసా యాత్ర చేపడుతున్నామన్నారు. అక్కడే ప్రజల సమక్షంలో పోరాట కార్యక్రమాన్ని రూపొందిస్తామని అన్నారు. ఈ సమావేశములో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కుండ్రపు రాం బాబు, నగర కార్యదర్శి వి.కొండలరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ , సిపిఎం సీనియర్ నాయకులు ఐ.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

నెలరోజుల పాటు ఉచితంగా పౌర సేవలు

ప్రజాశక్తి-తాళ్లపూడి

ప్రభుత్వం జగనన్న సురక్ష పేరుతో ఈనెల 23వ తేదీ నుంచి ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లు అందించేందుకు బృహత్తరమైన పథకాన్ని అమలు చేయనుందని తహశీల్దార్ టి.రాధిక తెలిపారు. సచివాలయాల ద్వారా ప్రభుత్వ అందిస్తున్న 540 రకాల సేవలను సర్టిఫికెట్లను జగనన్న సురక్ష పేరుతో జూలై 22వ తేదీలోగా ఆయా వ్యక్తులకు అవసరమైన సర్టిఫికెట్లను ఉచితంగా అందజేస్తుందని ఆమె తెలిపారు. ఈ సేవలకు సంబంధించి శుక్రవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో తహశీల్దార్‌తో పాటు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. విసి అనంతరం తహశీల్దార్ విలేకరులతో మాట్లాడుతూ ఈ సేవల కోసం తాళ్లపూడి మండల పరిధిలోగల 15 గ్రామాలలో రెండు టీములు ఏర్పాటు చేశామన్నారు.

తహశీల్దార్, ఇఒపిఆర్‌డి ఒక టీంగా, ఎంపిడిఒ, డిప్యూటీ తహశీల్దార్ రెండో టీం గా ఉంటారని తెలిపారు. పంచాయతీ సబ్ రిజిస్టర్ వంటి సమస్యలు పరిగణలోకి తీసుకుంటామని అంటూ ప్రతి వాలంటీర్ తన పరిధిలోగల 50 కుటుంబాల యజమానుల వద్దకు వెళ్లి వారికి అవసరమైన సేవల వివరాలు సేకరించి అధికారులకు తెలియజేస్తారని తహశీల్దార్ తెలిపారు. జూలై 22న జరిగే గ్రామ సభల ద్వారా ప్రజలు కోరుకున్న సర్టిఫికెట్లు వారికి అందజేస్తామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో తహశీల్దార్‌తో పాటు ఎంపిడిఒ వెంకటరమణ, ఇఒపిఆర్‌డి వీరన్న, డిటీ అహ్మద్, రీసర్వే డిటి భారతి, పంచాయతీ కార్యదర్శి హేమంతి సబ్ రిజిస్టర్ మస్తాన్‌లు ఉన్నారు.

మాట్లాడుతున్న తహశీల్దార్ రాధిక

21న ఆచార్య ఎస్.టేకి మెమోరియల్ లెక్చర్

ప్రజాశక్తి-రాజానగరం

ఎపి ఉన్నత విద్యా ప్రణాళిక బోర్డు ఇంటర్, ఇన్‌స్టిట్యూషనల్ రీజినల్ క్లస్టర్ ఆఫ్ గోదావరి డిస్ట్రిక్ట్స్ సహకారంతో నన్నయ యూనివర్శిటీలో ఈ నెల 21న ప్రొ.ఎస్.టేకి మెమోరియల్ లెక్చర్ డిజైన్ థింకింగ్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తున్నామని వీసీ ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. శుక్రవారం యూనివర్శిటీ వీసీ కార్యలయంలో వీసీ ఆచార్య కె.పద్మరాజు ఈ కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్ ను ఆవిష్కరించి వివరాలను తెలియజేసారు. యూనివర్శిటీ కన్వెన్షన్ సెంటర్‌లో ఆదికవి నన్నయ యూనివర్శిటీ డిపార్టమెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో ప్రొ.ఎస్.టేకి మెమోరియల్ లెక్చర్ ను నిర్వహిస్తున్నామన్నారు. రిసోర్స్ పర్సన్స్‌గా ఎక్స్‌ఐఎంఇ బెంగళూర్ రీసెర్చ్ డీన్ ప్రొఎన్‌ఎంకె.భట్టా హాజరై డిజైన్ థింకింగ్ పై ఉపన్యసిస్తారని చెప్పారు. ఆచార్య ఎస్.టేకి ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయానికి చేసిన సేవలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ఆచార్య కె.రమణేశ్వరి, ఆచార్య పి.సురేష్ వర్మ, డాక్టర్ ఎన్.ఉదయభాస్కర్, డాక్టర్ ఉమమహేశ్వరి, డిపార్టమెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ అధ్యాపకులు పాల్గొన్నారు.

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న విసి ఆచార్య కె.పద్మరాజు

బంక్ లో తనిఖీ చేస్తున్న అధికారులు

ఎంఆర్‌పి కంటే అదనంగా వసూలు చేస్తే చర్యలు

పెట్రోల్ బంకుల్లో తనిఖీలు

ప్రజాశక్తి-తాళ్లపూడి

ఎంఆర్‌పి ధరలకంటే అదనంగా ఎక్కువ సొమ్ము వినియోగదారుల నుండి వసూలు చేస్తే అటువంటి యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని తూనికలు కొలతల శాఖ అధికారులు అన్నారు. రావు శ్రీను అనే ఇద్దరు వినియోగదారులు స్పందనలో చేసిన ఫిర్యాదు మేరకు తూనికల అధికారులు తాళ్లపూడి, ప్రక్కిలంక, కుమారదేవం గ్రామాల్లో గల పెట్రోల్ బంకులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అయితే తనిఖీల సమయంలో ఏ విధమైన తేడాలు దొరకలేదని అధికారులు తెలిపారు. ఆ శాఖ అధికారులు లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ బి.సాయిరాం, ఇన్‌స్పెక్టర్ జివి.ప్రసాద్ మాట్లాడుతూ కొలతలతో పాటు నాణ్యతపై కూడా వినియోగదారులు ఫిర్యాదు చేశారని కొలతల వరకు తమ పరిధిలోనిదని నాణ్యత విషయంలో పెట్రోల్ కంపెనీ సేల్స్ సిబ్బందికి ఫిర్యాదు చేసుకోవాలని సూచించారు. అయితే తూనికలు కొలతల శాఖ అధికారులు తనిఖీలకు వస్తున్నారన్న విషయం ముందుగానే ఆయా యజమానులకు చేరిందని వినియోగదారులు ఆరోపిస్తున్నారు.

క్రికెట్ పోటీల్లో విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-గోపాలపురం

ఎన్‌టిఆర్ యూత్ క్రికెట్ టోర్నమెంట్ జిల్లాస్థాయి క్రికెట్ పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం శుక్రవారం జరిగింది. గోపాలపురం ఎన్‌టిఆర్ యూత్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు 15 రోజుల పాటు జరిగాయి. అనేక మండలాల నుంచి 40 టీంలు పాల్గొన్నాయి. శుక్రవారంతో పోటీలు ముగియడంతో బహుమతుల ప్రదానోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ మద్దిపాటి వెంకటరాజు పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. పోటీలలో మొదటి విజేతగా గోపాలపురం చెందిన వెస్ట్ ఇండియన్ టీం కైవసం చేసుకున్నారు. మొదటి విజేతలకు భారీ ట్రోఫీతో పాటు రూ.30 వేల నగదు అందజేశారు. రెండవ విజేతలుగా కొవ్వూరు -11 టీం కు ట్రోఫీతో పాటు రూ.20 వేల నగదు అందజేశారు. బెస్ట్ విన్నర్, రన్నర్, బ్యాట్స్మెన్, ఫీల్డర్, బౌల్డర్, ఫీల్డర్, మ్యాన్ అఫ్ ది మ్యాచ్ ప్రతిభ కనబరిచిన వారికి ట్రోఫీలు అందజేశారు. అనంతరం మద్దిపాటి వెంకట్రాజు మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లో కూడా పాల్గొని ప్రతిభను కనబరచాలని అన్నారు. మానసిక ఉల్లాసానికి, ఆరోగ్యకరమైన జీవితానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు, యువత క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలని అన్నారు. క్రీడలు నిర్వహించిన ఎన్‌టిఆర్ యూత్ సభ్యులను, సహాయ సహకారాలు అందించిన వారిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో రొంగలి సత్యనారాయణ, జేష్ట శ్రీధర్, యంట్ర ప్రగడ మంగారావు, కొర్లపాటి రాము, ఈలి శరత్ బాబు, మద్దిపాటి రోహిత్ సాయి, జేష్ట శ్రీనివాసరావు, ఉండవల్లి ప్రసాద్, మద్ది పట్టు రమేష్ ,ఆలపాటి గంగాభవాని, తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న దృశ్యం

రోటరి క్లబ్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-నిడదవోలు

రోటరి క్లబ్ ఆఫ్ నిడదవోలు సెంట్రల్ సేవలు అభినందనీయమని 3020 డిస్ట్రిక్ట్ గవర్నర్ ఏకేఎస్ భాస్కర రామ్ విశ్వనాథం అన్నారు. ఆయన శుక్రవారం అఫీషియల్ విజిట్ లో భాగంగా నిడదవోలు రోటరి క్లబ్ ను సందర్శించారు. ఆయనకు క్లబ్ అధ్యక్షులు మాచర్ల మధుసూదన రావు ఘన స్వాగతం పలికారు. ముందుగా తిమ్మరాజుపాలెం లింగంపల్లి గ్రామంలో రోటరీ సెంట్రల్ వద్ద బండి సూర్యనారాయణ, లక్ష్మీకాం తమ్మ వృద్ధాశ్రమాన్ని భాస్కర్‌రామ్ విశ్వనాథం సందర్శించారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సేవా కార్యక్రమాల గురించి చర్చిం చారు. వృద్ధాశ్రమ అభివృద్ధి పనులకు విశ్వనాథం రూ.2,50,000ఆయన వంతు సాయం గా వృద్ధాశ్రమ గౌరవ అధ్యక్షులు బండి వేణుగోపాలకృష్ణ అందజేశారు. అనంతరం రోటరి క్లబ్ సమావేశానికి వచ్చారు. భాస్కర రామ్ విశ్వ నాథం, రోటరీ రివర్ సిటీ ప్రెసిడెంట్ దొరబాబు, నిడదవోలుసెంట్రల్ క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్, క్లబ్ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. క్లబ్ అధ్యక్షులు మాచర్ల మధుసూదన రావు మాట్లాడుతూ 22-23 సంవత్సరంలో నిడదవోలు సెంట్రల్ చేసిన సేవా కార్యక్రమాలను వివరించారు. నిడదవోలు సెంట్రల్ నుంచి రోటరీ ఫౌండేషన్‌నకు రెండువేల డాలర్లు, రోటరీ పోలియో ఫౌండేషన్ నకు 256 డాలర్లు చెల్లించామన్నారు. అనంతరం గవర్నర్‌కి క్లబ్ నివేదిక అందజేశారు. విశ్వనాథం మాట్లాడుతూ నూతన సభ్యత్వం గురించి మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో ఉత్సాహవం తమైన యువకులను చేర్చుకొనుటవలన సేవా కార్యక్రమాలు విజయవం తంగా పూర్తిచేయ వచ్చు న్నారు. అనంతరం ఆయ నను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బండి గోపాలకృష్ణ, బిఎన్‌వి.ప్రసాద్, ముళ్ళపూడి వెంకట రావు, నల్లూరి వీరరాఘవులు, పాతూరి నాగేశ్వరావు, ఎదల నాగేశ్వరరావు, జి.శ్రీనివాసరావు, అవినాష్ జైన్,పి.సురేష్, విక్రమ్‌జైన్ తదితరులు పాల్గొన్నారు.



గవర్నర్ భాస్కర్ రామ్ విశ్వనాథం సన్మానిస్తున్న దశ్యం

సాధారణ స్థితికి జిజిఎస్ పనులు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

జిజిఎస్-కేశనపల్లి వద్ద శుక్రవారం మధ్యాహ్నం 13.04 గంటలకు ఎండుగడ్డిలో మంటలు చెలరేగాయి. వెంటనే అగ్నిమాపక వ్యవస్థను యాక్టివేట్ చేసి 12 నిమిషాల్లో మంటలను ఆర్పివేశారని ఒఎన్‌జిసి అధికారులు తెలిపారు. అగ్నిమాపక చర్యలకు మద్దతుగా అగ్నిమాపక యంత్రాన్ని కూడా మోహరించారన్నారు. అనంతరం ముందుజాగ్రత్త చర్యగా చుట్టుపక్కల ప్రాంతాలను వాటర్ స్ప్రే చేశారన్నారు. ఈ ప్రాంతంలో వేడిగాలుల పరిస్థితుల కారణంగా ఫ్లేర్ స్టాక్ ప్రాంతం చుట్టూ ఎండు గడ్డి ఉందని, ఇది ఏదో చిన్న లిక్విడ్ క్యారీఓవర్ కారణంగా మంటలు చెలరేగి ఉండవచ్చన్నారు. జిజిఎస్ కార్యకలాపాలు త్వరగా సాధారణ స్థితికి వచ్చాయని, ఎలాంటి ఆస్తి నష్టం జరగలేదన్నారు.

మాజీ మంత్రి జక్కంపూడి విగ్రహం ధ్వంసం

ప్రజాశక్తి - సీతానగరం

ఇనుగంటి వారి పేట గ్రామంలో రోడ్డు వెడల్పులో భాగంగా మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహన్‌రావు విగ్రహాన్ని పంచాయతీ అధికారులు గ్రంధి వారి స్థలంలో భద్రపరిచారు. గుర్తు తెలియని వ్యక్తులు రామ్మోహన్ రావు విగ్రహాన్ని మరియు శిలాఫలకాన్ని ధ్వంసం చేయడంతో శుక్రవారం ఉదయాన్నే గమనించిన రామ్మోహన్ రావు అభిమానులు ఆందోళనలు చేపట్టారు. స్థానిక గ్రామ సర్పంచ్ సత్యం శ్రీరామచంద్రమూర్తి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దాంతో స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. జరిగిన ఘటనపై ఆరా తీస్తున్నారు. డాగ్ స్క్వాడ్ తో పరిశీలించిన పోలీసులు నిందితులను గుర్తుపట్టేందుకు సీసీటీవీ ఫుటేజ్ లను పరిశీలిస్తున్నారు. ఉభయ గోదావరి జిల్లాల వైయస్సార్సీపి యువజన విభాగ అధ్యక్షులు జక్కంపూడి గణేష్ సంఘటనా స్థలానికి చేరుకుని జరిగిన సంఘటనను పరిశీలించారు. ఈ సందర్భంగా జక్కంపూడి గణేష్ మాట్లాడుతూ యువతకు ఆదర్శప్రాయంగా నిలిచిన జక్కంపూడి రామ్మోహన్ రావు విగ్రహాన్ని కూల్చివేయడం చాలా బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుర్రాల జ్యోత్స్న, ఎంపిటిసి సభ్యుడు సత్యం మదన్ మోహన్ బాబు, సాధే చంటిబాబు, సొసైటీ చైర్మన్ కొండేటి ప్రసాద్, పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ ఖాదర్ వల్లి, చిక్కాల దేవానందం, బట్టు వెంకటరాజు, సీనియర్ నాయకులు మద్దాల కొండలరావు, ఎస్‌సి సెల్ జిల్లా కార్యదర్శి అంబటి రమణ, మండల కో ఆప్షన్ పర్సన్ షేక్ ఇబ్రహీం, పలువురు వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ధ్వంసం చేసిన రామ్మోహన్ రావు విగ్రహం

ఎంపిడిఒ రామకృష్ణంరాజుకు అభినందనలు

ప్రజాశక్తి-ఉండ్రాజవరం

ఉండ్రాజవరం మం డల పరిషత్ నూతన అధికారి గా బాధ్యతలు స్వీకరించిన గాదిరాజు రామకృష్ణంరాజు, ఇంచార్జ్ ఇఒపి ఆర్‌డిగా బాధ్యతలు చేపట్టిన రామ ప్రసాదులు మండలాన్ని అభివృద్ధి దిశగా పయనింపజేస్తారని ఆశిస్తు న్నట్లు తాడిపర్రు సర్పంచ్ కె.నరేంద్ర బాబు తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో వారిద్దరినీ మర్యాద పూర్వకంగా కలిసి, పుష్ప గుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపినట్లు నరేంద్రబాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో తాడిపర్రు పంచాయతీ కార్యదర్శి పి.సత్యనారాయణ, సూర్యారావు పాలెం కార్యదర్శి వై.బాలకష్ణ తదితరులు పాల్గొన్నారు.

కులవివక్ష ఘటనపై నిరసన

ప్రజాశక్తి-నిడదవోలు

దళితచర్మ కారులు, దళిత ఉద్యోగులపై భీమవరం మున్సిపల్ కమిషనర్ కుల వివక్ష చూపించిన దారుణ సంఘటనకు నిరసనగా శుక్రవారం నిడదవోలు టక్కరిబాబా పేటలో చర్మ కారులు, దళిత మహిళలు కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. నిడదవోలు టక్కరిబాబాపేట దళితచర్మకారులు, దళిత ఉద్యోగులు కాన్ఫరెన్స్ హాల్ కుర్చీల్లో కూర్చున్నారని, వారిని కుర్చీల్లో ఎవరు కూర్చోబెట్టారు అంటూ అవమాన కరంగా బయటకు గెంటి వేయించిన భీమవరం మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ పై ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు అరెస్ట్ చేయాలని, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కెవిపి ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జువ్వల రాంబాబు డిమాండ్ చేశారు. రాం బాబు మాట్లాడుతూ ఈ అవమానకరమైన ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని రాంబాబు డిమాండ్ చేశారు ఈ కార్య క్రమంలో ప్రసాద్, లాజర్, యాకోబు, సుశీల మేరీ, సుందరమ్మ, శార మ్మ, ప్రమీల, ఆషా కుమారి, రత్న రాజు, ఝాన్సీ తది తరులు పాల్గొన్నారు.

కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిరసన

రైతు బజార్ నిర్మాణానికి స్థల పరిశీలన

ప్రజాశక్తి-కడియం

మండల కేంద్రం కడియంలో నిర్మించనున్న రైతు బజారు స్థలాన్ని వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు, మార్కెటింగ్ శాఖ ఇంజినీరింగ్ అధికారి పి.వెంకటేశ్వరరావు లు పరిశీలించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ, కడియం ప్రధాన కాల్వకు ఆనుకుని ఆర్ అండ్ బి కి సంబంధించిన సుమారు 50 సెంట్లు భూమిని రైతు బజార్ ఏర్పాటుకు అధికారులు గతంలోని గుర్తించారని, తాను రైతు బజార్ ఆవశ్యకతను ఎంపి మార్గాని భరత్ రామ్ కు వివరించడంతో రూ.61లక్షలు నిధులను మంజూరు చేశారన్నారు. దీనికోసం నిర్దేశించిన స్థలంలోని ఆక్రమణదారులు కోర్టును ఆశ్రయించడంతో రెండు సంవత్సరాలుగా రైతు బజార్ ఏర్పాటుకు అడ్డంకి ఏర్పడిందన్నారు. ఎట్టకేలకు కోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చిందన్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన పనులు ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కొత్తూరు బాల నాగేశ్వరరావు, ఆర్‌ఎస్ ఎన్.మూర్తి, కుసునూరి బాబులు, పున్నమరాజు వీర్రాజు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్

రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి వైసిపి ప్రభుత్వ పథకాలను అందిస్తోందని రాష్ట్ర హోం మంత్రి, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత అన్నారు. కొవ్వూరు టౌన్ లో 7వ వార్డు సచివాలయ పరిధిలో శుక్రవారం నిర్వహించిన 109వ రోజు గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి కోవురమ్మ గుడి వద్ద నుండి ప్రారంభించి పర్యటించారు. చిన్నారులు, మహిళలు, వృద్ధులతో మాట్లాడుతూ వారి బాగోగులను అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ఇండియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్‌గా ఆనంద్

ప్రజాశక్తి- గోకవరం

మండల కేంద్రమైన గోకవరం ఇండియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ గా ఆరు ఆనంద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన విజయనగరం జిల్లా నుంచి బదిలీపై గోకవరం ఇండియన్ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ గా వచారు. ఇంతవరకు బ్రాంచ్ మేనేజర్ గా విధులు నిర్వహించిన చంద్రశేఖర్ రాజమహేంద్రవరం బదిలీపై వెళ్లారు. ఆనంద్ మాట్లాడుతూ ఇండియన్ బ్యాంక్ బ్రాంచ్ పరిధిలో ఇప్పటికే రైతులకు పంట రుణాలు, డ్వాక్రా మహిళలకు రుణాలు ఇస్తామన్నారు.

విద్యార్థులకు నగదు అందజేత

ప్రజాశక్తి -గోకవరం

మండలంలోని మల్లవరం గ్రామపంచాయతీ పరిధిలో భూపతిపాలెం గురుకుల పాఠశాల, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. దీనిలో భాగంగా పాఠశాలలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభను కనబరిచిన ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు నగదు తోపాటు ప్రశంస పత్రాలు బహుమతులు ప్రిన్సిపల్ బి.రవి ఆధ్వర్యంలో పిఎంసి ఛైర్మన్‌ల సమక్షంలో అందజేశారు. ముఖ్యఅతిథిగా గోకవరం ఎంపిపి సుంకర శ్రీవల్లి వీరబాబు పాల్గొనినగదు ప్రశంస పత్రాలు బహుమతులు ప్రదానం చేశారు ఎంపిపి మాట్లాడుతూ సిఎం జగన్ విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇడుదుల లక్ష్మి, వైస్ ఎంపిపి గోకాడ చిట్టిబాబు, వైసిపి నాయకులు పైలా కళ్యాణ్, కామరాజుపేట సర్పంచ్ ఆడపా వెంకటరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రత్యేక వైద్యులతో వైద్యాధికారి, సిబ్బంది

పిహెచ్‌సిలో ప్రత్యేక వైద్యసేవలు

ప్రజాశక్తి-ఉండ్రాజవరం

స్థానిక పిహెచ్‌సిలో మూడవ శుక్రవారం స్పెషలిస్ట్ డాక్టర్లు వైద్య సేవలలో భాగంగా గైనకాలజిస్ట్ డాక్టర్ మదుల, ఊపిరితిత్తుల స్పెషలిస్ట్ డాక్టర్ మేరీ వసంత లు ఒపి సేవలు అందించారని శుక్రవారం ఉండ్రాజవరం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.ప్రసాద్ తెలిపారు. గైనిక్ సేవలో భాగంగా 24 మందిని, ఊపిరితిత్తులకు సంబంధించి 5 గురిని పరీక్షించి, తగిన వైద్య సేవలు అందించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రతి శనివారం ఎముకల స్పెషలిస్ట్ జితేంద్ర శ్రీ ఫణి తేజ అందించే సేవలను అవసరమైన వారు వినియోగించుకోవాలని కోరారు.

పెరవలిపెరవలి పిహెచ్‌సి, కానూరు నందు ప్రతి నెలా మూడవ శుక్రవారం లో భాగంగా స్పెషలిస్ట్ డాక్టర్లు రోగులను పరీక్షించారు. డాక్టర్ వి. మదుల(గైనకాలాజిస్ట్) 20 మంది గర్భిణులను పరీక్షించారు. వారికి ప్రసవ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. వారికి ఆసుపత్రి నందు మందులు పంపిణీ చేశారు. డాక్టర్ ఏ.మేరీవసంత(పల్మోనాలజిస్ట్) , 22 మంది అనుమానస్పద గుండె, శ్వాసకోస వ్యాధిగ్రాస్తులను పరీక్షించి, పరీక్షలు చేసి వారికీ మందులు అందజేశారు. ఆయా గ్రామాల ప్రజలు వైద్యుల సేవలను వినియోగించుకుని ఆరోగ్యంగా ఉండాలని వైద్యాధికారులు డాక్టర్ పి. తేజ శ్రీ, డాక్టర్ కె.హేమరాజు తెలియజేయుచున్నారు

కార్టూ'నిజం'



నేరాలు ఘోరాలు

100 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - పెద్దాపురం

ఆనూరులో ఎస్ఇబి సిఐ కెవి స్వామి ఆధ్వర్యంలో శుక్రవారం సిబ్బంది సారా బట్టీలపై దాడులు నిర్వహించారు. సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 100 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామని ఎస్ఇబి ఎస్ఐ వై.నాగేంద్రకృష్ణ తెలిపారు. దీనికి సంబంధించి ఒక వ్యక్తిపై కేసు నమోదు చేశామన్నారు. సారా తయారు చేసినా, అమ్మకాలు జరిపినా, రవాణా చేసినా చర్యలు తీసుకుంటామని సిఐ స్వామి హెచ్చరించారు.

తొమ్మిది గ్యాస్ బండలు స్వాధీనం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

రెస్టారెంట్లలో అక్రమంగా వినియోగిస్తున్న తొమ్మిది డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారి కె.కుమార్ మాట్లాడారు. ప్రత్తిపాడు మండలం రాసపల్లి అడ్డ రోడ్‌లో గల శివదుర్గ ఫ్యామిలీ రెస్టారెంట్‌లో తనిఖీలు చేశామన్నారు. అక్రమంగా వినియోగిస్తున్న 9 డొమెస్టిక్ సిలిండర్లను స్వాధీనం చేసుకుని సివిల్ సప్లయిస్ అధికారులకు అప్పగించామన్నారు. రెస్టారెంట్ యజమాని పెద్దిరెడ్డి పాపారావుపై ఈసీ చట్టం కింద కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నామన్నారు.

రెస్టారెంట్లపై విజి'లెన్స్'

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలోని అమలాపురం పట్టణంలో పలు రెస్టారెంట్లలో శుక్రవారం విజిలెన్స్ అధికారులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు, మున్సిపల్ వార్డ్ శానిటరీ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రెటరీ దాడులు నిర్వహించారు. గ్రీన్ ట్రీ రెస్టారెంట్‌లో 5 కేజీల నిషేధిత సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ కవర్స్, కిచెన్‌లో అపరిశుభ్ర వాతావరణం ఉన్నట్టు గుర్తించారు. రూ.7,500 అపరాధ రుసం విధించారు. రెస్టారెంట్‌లో నిల్వ ఉన్న చికెన్ ఫ్రైని గుర్తించి శాంపిల్స్ సేకరించారు. శ్రీదేవి రెస్టారెంట్ అండ్ బార్‌లో 5.38 కేజీల నిషేధిత సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ కవర్స్, ప్లాస్టిక్ గ్లాసులు, కిచెన్‌లో అపరిశుభ్ర వాతావరణం గుర్తించారు. రూ.15వేలు అపరాధ రుసుము వేశారు. చికెన్ ఫ్రై శాంపిల్స్‌ను సేకరించి విశ్లేషణ నిమిత్తం నాచారంలోని ఫుడ్ ల్యాబ్‌కు పంపారు. నాన్-స్టాండర్డ్ వేయింగ్ మెషిన్, ప్రామాణికం కాని 30 ఎంఎల్, 60 ఎంఎల్ పెగ్ కొలతలు ఉపయోగించడాన్ని గుర్తించారు. దీంతో లీగల్ మెట్రాలజీ అధికారులు సెక్షన్ 8/25 కింద కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా రీజనల్ విజిలెన్స్ ఇన్‌ఛార్జి ఎస్‌పి కె.కుమార్ మాట్లాడారు. రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ పరిధిలోని మూడు జిల్లాలలో రెస్టారెంట్లు, బార్లపైదాడులు చేశామన్నారు. యజమాన్యాలు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలన్నారు. లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో డిఎస్‌పి ముత్యాలునాయుడు, కార్యాలయ ఇన్‌స్పెక్టర్ సత్యకిషోర్, వ్యవసాయ అధికారి భార్గవ మహేష్, కానిస్టేబుల్ లోవకుమార్, లోవరాజు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో గేదె మృత్యువాత

ప్రజాశక్తి-మండపేట

స్థానిక వీరభద్రపురంలో గడ్డి వాము, పశు వులపాక దగ్ధం కావడంతో ఒక పాడి గేదె మృత్యువాత పడింది. మరో గేదె తీవ్రంగా గాయపడింది. అగ్నిమాపక సిబ్బంది, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రైతు యేలుబండి శివరావుకు చెందిన పశువుల పాక వద్ద శుక్రవారం ఉదయం విద్యుత్ వైర్లు గాలికి ఒకదాని కొకటి తగలడంతో నిప్పులు రేగాయి. అవి పాకపై పడటంతో మంటలు చెలరేగాయి. గడ్డి వాము పూర్తిగా కాలి బూడిదైంది. పాకలో ఉన్న గేదె మృత్యువాత పడగా మరో గేదె తీవ్రంగా గాయపడింది. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు.

యానాం వార్తలు

సమావేశంలో మాట్లాడుతున్న సిఎస్

పుదుచ్చేరి సిఎస్ సుడిగాలి పర్యటన

పుదుచ్చేరి ప్రభుత్వ ప్రధానకార్యదర్శి రాజీవ్ వర్మ శుక్రవారం సుడిగాలి పర్యటన జరిపారు. ఈ సందర్భంగా ఆయన పలు ప్రాంతాలను తనిఖీ చేశారు. దీర్ఘకాలిక సమస్యగా ఉన్న కనకాలపేట డంపింగ్ యార్డు తొలగింపు డిమాండ్ నేపథ్యంలో డంపింగ్ యార్డును ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణం కనకాలపేట డంపింగ్ యార్డును తొలగించాలన్నారు. గోపాల్ నగర్‌లో ఎంపిక చేసిన స్థలంలో రీసైక్లింగ్ పార్కును నెలకొల్పాలన్నారు. దీనిపై స్థానికులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం గోపాల్‌నగర్‌లో ఆయుష్ ఆసుపత్రి పనులను పరిశీలించారు. పనులను వేగవంతం చేయాలన్నారు. గోదావరి వరదల సమయంలో తరుచూ ముంపుకు గురవుతున్న ఓల్డ్ జీవనగర్ ప్రాంతాన్ని, ఔట్ ఫాల్ స్లూయిజ్ లాకులను పరిశీలించారు. రాజీవ్ బీచ్‌ను పరిశీలించి శిధిలమవుతున్న శివంబాత్ ను బాగుచేయించాలన్నారు. దరియాలతిప్ప ఐలాండ్-3లో మడ అటవీ పర్యాటక ప్రాంతాన్ని పరిశీలించి ఉడెన్ వాక్‌వే ద్వారా వెల్లి బోటు షికారు చేశారు. పర్యాటకాభివృద్ధికి చేపట్టాల్సిన అభివద్ధి పనులపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

నిధులు వచ్చినా పనులు ప్రారంభించడం లేదు :ఎంఎల్ఎ అశోక్

ఎంఎల్ఎ ల్యాడ్ నిధులు మంజూరైనా అభివృద్ధి పనులు మాత్రం చేపట్టకుండా పిడబ్ల్యుడి అధికారులు కావాలనే నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ప్రధాన కార్యదర్శి రాజీవవర్మను కోరారు. స్థానిక ఎస్ఆర్‌కె ప్రభుత్వ కళాశాల సమావేశ గదిలో అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఇళ్లపట్టాలు మంజూరుచేయాలన్నారు. పసుపురంగు రేషన్ కార్డుల్లో అర్హులైన బిపిఎల్ వర్గాల వారికి ఎరుపురంగు కార్డులు ఇవ్వాలన్నారు. స్థానిక జిజిహెచ్‌లో ఆధునిక వైద్యసదుపాయలను కల్పించాలని, డ్వాక్రా మహిళలకు బ్యాంకుల ద్వారా రుణాలను నిలిపివేశారని ఆయన దృష్టికి తీసుకొచ్చారు.

పనులు ప్రారంభించకపోతే చర్యలు

పనులు నిలివేసినవారిపై ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటామని ప్రధాన కార్యదర్శి రాజీవ్ వర్మ హెచ్చరించారు. ముఖ్యంగా ఆయుష్మాన్ భారత్ ద్వారా వైద్యంను నిరాకరించే ఆసుపత్రులను బ్లాక్ లిస్ట్‌లో పెడతామన్నారు. వికలాంగులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని ఆదేశించారు. మరో నెలరోజుల్లో మళ్లీ సమీక్ష ఉంటుందన్నారు. అనంతరం ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పుదుచ్చేరి ఇన్‌ఛార్జి కలెక్టర్ ఎల్.కుమార్, హెల్త్ డైరెక్టర్ ఉదయ్‌కుమార్, ఆర్ఎఒ మునిస్వామి, మున్సిపల్ కమిషనర్ ద్విజ్ గోయల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సర్కారు బడుల్లో పిల్లల్ని చేర్పించండి

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అన్ని రంగాల్లోనూ సత్తా చాటుతున్నారని పిల్లలను సర్కారు బడుల్లో చేర్పించాలని రాజీవ్ గాంధీ గవర్నమెంట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ హెచ్ఎం వి.నాగనళినికుమారి అన్నారు. శుక్రవారం 200 మంది విద్యార్థులతో యానాం పురవీధుల్లో ర్యాలీ నిర్వ హించారు. ప్రభుత్వ స్కూళ్లలో పిల్లలను చేర్పించాలని నినాదాలు చేస్తూ ర్యాలీని కొన సాగించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారని, అత్యుత్తమ విద్యతో పాటు పాలు, మధ్యాహ్నం భోజనం, యూనిఫామ్, సైకిళ్లు, పుస్తకాలను ఉచితంగా అందిస్తున్నారన్నారు. ఈ ఏడాది నుంచి పిఎంశ్రీ పథకం ద్వారా ఆధునిక వసతులు సమకూరుస్తున్నట్లు తెలిపారు.

సత్యదేవుని ఆలయంలో హోం మంత్రి వనిత తదితరులు

సత్యదేవుని దర్శించుకున్న మంత్రి వనిత

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం సత్యనారాయణ స్వామిని హోం మంత్రి తానేటి వనిత శుక్రవారం దర్శించుకున్నారు. దేవస్థానం ఇఒ ఎస్.ఆజాద్, చైర్మన్ ఐవి.రోహిత్ ఆధ్వర్యంలో మంత్రికి ఆలయ లాంచనాలతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. మంత్రికి సత్యదేవుని ప్రసాదాన్ని చైర్మన్ ఐవి రోహిత్ అందించారు. స్వామివారి జ్ఞాపకను దేవస్థానం ఇఒ ఆజాద్ అందించారు. ఆమె వెంట దేవస్థానం పిఆర్ఒ కష్ణారావు, లక్ష్మీనారాయణ, ఆలయ అధికారులు, పోలీసు అధికారులు ఉన్నారు.

గ్యాస్ లీకేజీ కలకలం

తూర్పుపాలెం గెయిల్‌లో పైపులైనులో గ్యాస్ ఫైర్
12 నిమిషాల్లో మంటలను ఆర్పేసిన సిబ్బంది

ప్రజాశక్తి-రాజోలు

మలికిపురం మండలం కేశనపల్లి - తూర్పుపాలెంలో గ్యాస్ మంటలు ప్రజలను భయాందోళనకు గురిచేశాయి. గెయిల్ జిసిఎస్‌లో శుక్రవారం గ్యాస్ లీకై మంటలు చెలరేగాయి. గ్యాస్ కలెక్టింగ్ స్టేషన్‌లో రోజువారి కార్యకలాపాలు జరుగుతుండగా ఈ ఫైర్ అయ్యినట్లు గెయిల్ సిబ్బంది తెలిపారు. జిసిఎస్ ప్లాంట్‌లోనే ప్రమాదం జరగడంతో గ్రామస్తులు భయాందోళన గురైనారు. గెయిల్ అధికారులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న వెంటనే గెయిల్ నిపుణులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని లీకేజీని అరికట్టారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కేసనపల్లిలో ఓఎన్‌జిసి సైట్ వద్ద గ్యాస్ బావిలో సంభవించిన మంటలను సత్వరం ఆర్పి వేసినట్లు కలెక్టర్ హిమాన్షు శుక్ల ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి భయాందోళనలు చెందన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. ఈ ఘటనలో ఎలాంటి నష్టం జరగలేదనిఆ ప్రకటనలో తెలిపారు.

ప్రమాదంతో ఎగసిపడిన పొగలు

సమావేశంలో మాట్లాడుతున్న పద్మ

ఆశాలకు కనీస వేతనం అందించాలి

ప్రజాశక్తి - గండేపల్లి

ఆశాలకు కనీస వేతనంతో పాటు సంక్షేమ పథకాలు అందించాలని సిఐటియు ప్రధాన కార్యదర్శి సిహెచ్.పద్మ అన్నారు. శుక్రవారం గండేపల్లి పిహెచ్‌సి వద్ద ఆశాలతో సమావేశం నిర్వహించారు. పద్మ మాట్లాడుతూ స్థలం ఉన్నవారికి లోన్ ఇవ్వడం లేదని ప్రస్తుత పరిస్థితుల్లో అన్ని పెరగడం వల్ల చాలా ఇబ్బందిగా ఉంటుందన్నారు కేవలం రూ.10వేలు జీతం ఇచ్చి వెట్టిచాకిరి చేయించుకుంటున్నారన్నారు. గతంలో జాతీయ కార్యక్రమాల ద్వారా ఒక్క కేసుకి ఇన్సెంటివ్ రూ.1000 నుంచి రూ.3వేల వరకూ వచ్చేయమన్నారు. ఈరోజు నూతన ఆ భవన నిర్మాణానికి సుమారు నియోజవర్గంలో 10 పిహెచ్‌సిల నుంచి ఆశాలను పిలిపించారన్నారు. మధ్యాహ్నం 12 గంటల వరకు కూర్చోబెట్టారన్నారు. కనీసం తాగునీరు కూడా ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా ఆశాల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వాలు దృష్టి సారించాలన్నారు.

ప్రజారోగ్యమే లక్ష్యంగా 'స్వచ్ఛ సంకల్పం'

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

ప్రజారోగ్యమే లక్ష్యంగా జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నట్టు హౌసింగ్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్, వైసిపి పెద్దాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు చెప్పారు. సామర్లకోట మున్సిపాలిటీలో స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా అందు బాటులోకి వచ్చిన ఈ- ఆటోలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో తడి, చెత్త పొడి చెత్తలను వేరుగా సేకరించి వాటి నుంచి ఆదాయం పొందేందుకు వీలుగా ఈ-ఆటోలను ఉపయోగించ నున్నట్లు చెప్పారు. దీని కోసం ప్రభుత్వం సామర్లకోట మున్సిపాలిటీకి 8 వాహనాలను అందించిందన్నారు. అనంతరం ఈ-ఆటోలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గంగిరెడ్డి అరుణ, వైస్ చైర్మన్ ఊబా జాన్‌మోజెస్, మున్సిపల్ కమిషనర్ జె.రామారావు, ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు ప్రారంభం

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి శివారు ఇండియన్ ఆయిల్ బంక్, హిమజ ఫిల్లింగ్ స్టేషన్‌ను జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు శుక్రవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ చంద్రపాటి వరచంద్రకాంత శ్రీరామ్ గణేశుల వ్యాపారం దినదిన అభివద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రపాటి శ్రీరామ్‌గణేష్, ఎంపిపి చలగళ్ల దొరబాబు, కుంచె రాజా, అత్తులూరి నాగబాబు, జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ బాబు, తోట రవి, ఓబిన్ని వీరబాబు పాల్గొన్నారు.

ప్రకటన
మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 1/2020

బిట్వీన్:

వై.చక్రధరుడు & అదర్స్ ...వాదులు

అండ్

బొల్లి సీతారామయ్య (డైడ్) & అదర్స్ ...ప్రతివాదులు

D-10: మిరియాల చంటమ్మ, భర్త: చంద్రరావు, 40 ఇయర్స్, కోలంక, పిఠాపురం మండలం PTPJCJ.
D-11: దొడ్డిపట్ల అక్కిరాజు, భర్త: సత్తిబాబు, 38 ఇయర్స్, వన్నెపుడి, గొల్లప్రోలు మండలం PTPJCJ.
D-11: యర్రా రత్నకుమారి, భర్త: రాంబాబు, 35 ఇయర్స్, ఉత్తర కంచి, ప్రత్తిపాడు మండలం Prathipadu JCJ.

పై నెంబరు దావాలో వాది మిమ్ముల్ని డి10 టు డి12 మొగలి వీరాజు వారసులుగా చేర్చమని కోరియున్నారు. మీరు నోటీసు అందుకోనందున శ్రీ కోర్టు వారు పేపరు ద్వారా నోటీసు ఆర్డరు వేసినారు. కావున మీ అభ్యంతరములు ది. **19-06-2023వ తేదీ ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీ వాదనలు తెలియచేయవలెను.** లేని ఎడల మీకు వ్యతిరేకముగా తీర్పు చెప్పబడును.

బత్తిన లక్ష్మణ దొర
అడ్వకేట్, పిఠాపురం.
సెల్: 98481 84474

ముగిసిన నాటిక పోటీలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

దంటు కళాక్షేత్రంలో కాకినాడ కల్చ రల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు జరిగిన జాతీయ స్థాయి నాటికల పోటీలు శుక్రవారంతో ముగిశాయి. అనంతరం బహుమతి ప్రదానం జరిగింది. విశాఖకు చెందిన తెలుగు కళాసమితి వారు ప్రదర్శించిన 'నిశ్శబ్దమా నీ ఖరీదెంత' నాటిక ఉత్తమ ప్రదర్శనగా ఎంపికైంది. కరీంనగర్ చైతన్య కళాభారతి వారి చీకటి పువ్వు నాటిక ద్వితీయ ఉత్తమ ప్రదర్శనగా, గుంటూరు అభినయ ఆర్ట్స్ వారి అతీతం తృతీయ ఉత్తమ ప్రదర్శనగా బహుమతులందుకున్నాయి. ఉత్తమ నటుడిగా 'అతీతం' నాటికలో రాఘవ పాత్రధారి ఎన్.రవీంద్రరెడ్డి, ఉత్తమ నటిగా చీకటిపువ్వు నాటికలో పవిత్ర పాత్రధారి లహరి ఎంపిక య్యారు. ఉత్తమ దర్శకుడిగా 'అందిన ఆకాశం' నాటిక దర్శకుడు భాషా, ఆహార్యం కొత్త పరిమళం నాటికలో రమణారావు, సంగీత దర్శకునిగా లీలామోహన్, రచన నిశ్శబ్దమా నీ ఖరీదెంత, జ్యూరీ అవార్డులను రైతేరాజులో రైతుపాత్రధారి భుజంగరావు, అతీతంలో శ్రీమతి పాత్రధారి నిర్మల, నాన్నా నేనొచ్చేస్తాలో సావిత్రి, నిశ్శబ్దమా నీ ఖరీదెంతలో హేమ ఎంపికయ్యారు. విజేతలకు ది యంగ్మెన్స్ హ్యాపీ క్లబ్ అధ్యక్షుడు దంటు భాస్కరరావు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షుడు పివి.రావు, ప్రధాన కార్యదర్శి ఎం.విశ్వేశ్వరరావు, అసోషియేషన్ నాయకులు నాగిరెడ్డి సతీష్, మార్ని జానకిరామ్ చౌదరి, నాదెళ్ల ప్రభుదాస్, కె.కృష్ణారావు, జి.సత్యమూర్తి, కొర్రపాటి సౌజన్యరావు, కె. శ్రీనివాసరావు, మోహనరావు పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పడి పోయినది

ది.09-05-2023న మోకా లోవ కుమార్, తండ్రి: చిన్నబ్బాయి, ముమ్మిడివరం మండలం, అయినాపురం పంచాయతి వీధుల చెరువు గ్రామ వాసిని. నెం. ఎం 2598807 గల పాస్‌పోర్ట్ ను జీరాక్స్ నిమిత్తం ఇంటి నుండి ముమ్మిడివరం సెంటర్‌కు వెళ్ళు తుండగా మార్గం మధ్యలో పడిపోయినది. దొరికిన వారు క్రింది అడ్రస్ కు అందజేయగలరు.

మోకా లోవ కుమార్
తండ్రి :చిన్నబ్బాయి, అయినాపురం,
ముమ్మిడివరం మండలం, డా.బి ఆర్
అంబేద్కర్ కోనసీమ జిల్లా,
సెల్ నెం. 97012 87099

గొల్లప్రోలు నగర పంచాయితీ కార్యాలయం

ఆర్.ఓ.సి.నెం. 26/2023-ఇ1 తేది.16-06-2023

ఇ-ప్రొక్యూర్‌మెంటు టెండరు నోటీసు

గొల్లప్రోలు నగరపంచాయితీ **Chief Minister Dovelopment Funds (CMDF)** 2022-23 రూ.49.00 లక్షలు విలువ గల 5 పనులను, **Startup Grant** మరియు మునిసిపల్ సాధారణ నిధులతో రూ.87.20 లక్షలు విలువ గల 1 పనిని వెరశి మొత్తం రూ.136.20 లక్షలు విలువ గల 6 పనులను చేపట్టుటకు అర్హత గల కాంట్రాక్టర్ల నుండి ఇ-ప్రొక్యూర్‌మెంటు పద్ధతిన ఆన్‌లైన్ టెండర్లు ఈ క్రింది చూపవడిన షెడ్యూలు ననుసరించి ఇందుతో టెండరు ప్రకటన జారీ చేయడమైనది. మిగిలిన వివరములు **www.apeprocurement.gov.in** నందు తెలుసుకొనవచ్చును.

బిడ్డు డాక్యుమెంట్లు డౌన్‌లోడు ప్రారంభ తేది : **20-06-2023** సమయం **11:00 A.M.** నుండి
బిడ్డు డాక్యుమెంట్లు డౌన్‌లోడు ఆఖరు తేది : **09-07-2023** సమయం **03:00 P.M.** వరకు
బిడ్డు డాక్యుమెంట్లు తీసుకొనుటకు ఆఖరు తేది : **09-07-2023** సమయం **04:00 P.M.** వరకు
ప్రైస్ బిడ్డు ఓపెన్ చేయు తేది : **10-07-2023** సమయం **11:00 A.M.** లకు

సం/- **కమీషనర్,** గొల్లప్రోలు నగర పంచాయితీ

గ్రామపంచాయితీ కార్యాలయం, గోగన్నమఠం
మామిడికుదురు మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

రి.క.నెం. /2023 తేది.16-05-2023

టెండరు ప్రకటన

డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, గోగన్నమఠం గ్రామ పంచాయితీకి 2023-24 సం॥మునకు ఈక్రింది షెడ్యూలు దాఖలా సామాగ్రి సప్లై చేయుటకు సీలు వేసిన టెండర్లు ఈక్రింది సంతకం చేసిన వారిచే **ది.20-06-2023 తేదీ మంగళవారం మధ్యాహ్నం 02:00 గం॥లకు** అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. టెండర్లకు డిపాజిట్ షెడ్యూల్‌లో చూపిన విధముగా రుసుము చెల్లించి టెండరు దాఖలు చేయవలెను.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1.	2023-24 సం॥మునకు ముగ్గు, బ్లీచింగు, ఫినాయిలు మరియు పారిశుద్ధ్య పరికరములు సరఫరా	500-00
2.	2023-24 సం॥మునకు చేతి పైపులు విడిభాగములు, కుళాయి విడిభాగములు సరఫరా (R.W.S. C.P.W.S. సామాగ్రి)	500-00
3.	2023-24 సం॥మునకు స్టేషనరీ, బుక్స్ & ఫారమ్స్ సరఫరా	500-00
4.	2023-24 సం॥మునకు వీధి లైట్లు కొత్తవి మరియు విడి భాగములు	500-00

నోట్: గ్రామపంచాయతీ నిధులననుసరించి చెల్లింపులు చేయబడును.
షరతులు: ప్రజా ఆరోగ్య సామాగ్రి డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రభుత్వం వారు ఆమోదించిన రేట్లకు లోబడి సరుకు సరఫరా చేయవలెను.

శ్రీమతి అల్లు విజయలక్ష్మి సురేష్‌బాబు, సర్పంచ్, గ్రామపంచాయితీ, గోగన్నమఠం
సం/- **పి.వి.ఎస్.వి.ప్రసాద్**, పంచాయితి కార్యదర్శి, గోగన్నమఠం

అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా బోధన

ప్రజాశక్తి - తాళ్లరేవు

ప్రభుత్వ పాఠశాలల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా బోధన కోసం ముఖ్యమంత్రి రూ.60 వేల కోట్లను ఖర్చు చేస్తున్నారని ఎంపిపి రాయుడు సునీత, జడ్‌పిటిసి సభ్యులు దొమ్మేటి సామ్యూల్‌సాగర్ అన్నారు. తాళ్లరేవు హైస్కూల్లో హెచ్ఎం ఆశాలత అధ్యక్షతన నిర్వహించిన ఆణిముత్యాలు కార్యక్రమంలో వీరు మాట్లాడారు. విద్యారంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. అనంతరం పదో తరగతిలో ప్రతిభ కనబర్చిన పలివెల ప్రతాప్, అంగాడి గీతాశ్రీ, సంగాడి రామ్‌చరణ్‌తేజ్, కొప్పాడి వైష్ణవి ప్రియలకు నగదు పురస్కారాలు, సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందించారు. టీచర్ భారతి విద్యార్థులకు ప్రత్యేకంగా ఒక్కొక్కరికి రూ.500 చొప్పున అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రెడ్డి బాబు, చిట్టూరి చలపతి, నందికోళ్ల శ్రీమన్నారాయణ, పిఎంసి చైర్మన్ మట్టపర్తి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సుబ్బిరెడ్డి మృతికి సిపిఎం నివాళి

ప్రజాశక్తి- కాకినాడ

కాకినాడ సెజ్‌లో 10 వేల ఎకరాలు రైతుల వద్ద నుంఎతీ బలవంతంగా తీసుకుని, భూమి అమ్మని రైతుల భూములు కూడా ఫెన్సింగ్ వేసి రైతులను భూముల్లోకి దిగకుండా చేసిన టిడిపి, వైసిపి ప్రభుత్వాల దమనకాండను నిరసించి, ఉద్యమించిన రైతు నాయకుడు పెనుమల్లు సుబ్బిరెడ్డి పోరాట పటిమ త్యాగనీయమని సిపిఎం జిల్లా కమిటీ నివాళులు అర్పించింది. సుబ్బిరెడ్డి శుక్రవారం గుండె పోటుతో వైద్యం పొందుతూ హాస్పిటల్‌లో మృతి చెందడం పట్ల సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్ సంతాపం ప్రకటించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సాను భూతిని తెలియచేసారు. సుబ్బిరెడ్డి140 రోజుల జైలు జీవితం గడిపారని, పోలీస్ నిర్బంధాన్ని ఎదుర్కొన్నారని ఆయన నివాళు లర్పించారు.

ఇంజినీర్ల చేతిలోనే దేశాభివృద్ధి

ఎఎన్‌యు సెట్‌లో దరఖాస్తుకు 19 వరకూ గడువు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

దేశాభివృద్ధి ఇంజినీర్ల చేతిలోనే ఉంటుందని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ విసి పి.రాజశేఖర్ పేర్కొన్నారు. యూనివర్సిటి ప్రతిష్టాత్మకంగా ఎఎన్‌యు ఇంజినీరింగ్ ఎంట్రన్స్ టెస్ట్-2023ని నిర్వహిస్తోందన్నారు. జూన్ 19వ తేదీతో దరఖాస్తుల స్వీకరణకు గడవు పూర్తవుతుందన్నారు. జూన్ 22వరకూ రూ.750 అపరాధ రుసుంతో దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. 23 నుంచి www.anu.ac.in లేదా www.anucet.in వెబ్ సైట్‌ల నుంచి హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ప్రవేశ పరీక్ష జూన్ 25న, జూన్ 27న ఫలితాల విడుదల ఉంటుందన్నారు. అర్హులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 0863-2346171, 0863-2346138, 9440258811, 9440258822 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

దస్తావేజు పడిపోయినది

ది.15-06-2023న బడుగు పద్మజ, తండ్రి: (లేటు) పరమట భగీరథి. ముమ్మిడివరం నగర పంచాయతీ వాసిని. సర్వే నెంబర్ 1428 గల దస్తావేజును జీరాక్స్ నిమిత్తం ఇంటి నుండి హైస్కూల్ సెంటర్‌కు వెళ్ళు తుండగా మార్గంమధ్యలో ఒరిజినల్ దస్తావేజు పడిపోయినది. దొరికిన వారు క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

బడుగు పద్మజా
భర్త: బాలస్వామి, డోర్ నెం.13-201/1,
బాలయోగి కాలనీ, ముమ్మిడివరం,
డా.బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా,
సెల్ నెం.70951 69209

నోటీసు
ఒంగోలు ఫ్యామిలీ జడ్జి వారి కోర్టులో
MC No 4/2023

Between

చుందూరి వెంకట కిరణ్మయి .....పిటిషనరు

వర్సెస్

బండికట్ల శివకుమార్ ....రెస్పాండెంట్

టు

బండికట్ల శివకుమార్, తండ్రి నాగేశ్వరరావు
డోర్ నెంబర్4-8-026(a),
సుబ్రహ్మణ్య భారతి వీధి,
జిఎంసి బాలయోగి స్టేడియం దగ్గర,
యనాం - 533464

పై నెంబర్ కేసులో మీకు నోటీసు నిమిత్తం వాయిదా తేదీ 30-06-2023న ఉన్నది మీరు ఆరోజు ఉదయం 10:30కి పై కోర్టు వారి ఎదుట స్వయంగా హాజరై సంజాయిషీ తెలియజేసు కోనవల్సింది లేని ఎడల మీ పరోక్షమున కేసు తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియజేయ డమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఇట్లు
అడుసుమల్లి రామయ్య
పిటిషన్ తరపు న్యాయవాది
ఒంగోలు

PUBLICATION

Under Instructions from my client **Manvi Dairy and Milk Products Private Limited**, Rep. by its Director **Smt. Kalturi Veera Venkata Surya Lakshmi**, W/o. T.V.V.N. Vara Prasad, office at Door No.6-82, Sy. No.158/1 & 158/2, Vadisaleru Village, Rangampeta Mandal, East Godavari, I issue the following publication and inviting objections if any from the Public.

My client purchased the schedule properties from **Pendyala Nalinikanth** on **17-07-2021** and obtained sale deeds which is registered as document No.**2849/2021** and **2850/2021** before SRO, Peddapuram and took possession of the schedule properties. At the time of purchasing the schedule properties, It was informed to my client that the Original Link Document No.862/1960 Registered before SRO, Peddapuram on 22-5-1960 stands in the name of Pendyala Manikyam was lost and in that connection Police complaint was given in Rangampeta Police Station by Pendyala Sujatha W/o Ranga Rao by stating that while she took the original for taking Xerox in Vadisaleru Village on 04-01-2021 she lost the Original Document, and she gave the complaint to police on 05-01-2021 and on 10-01-2021 the Rangampeta SHO, gave a certificate stating that the Original Link Document No.862/1960 stands for Ac.1-53 cents of land in Sy.No.158/1 was not traced. She also gave a paper publication by that time and informed the public about the loss of document.

My client intended to take loan on the schedule property from State Bank of India, Main Branch and wishes to mortgage the schedule property in the Bank. My client informs that there are no claims or encumbrances over the schedule property.

Therefore, it is informed to all, that if anyone is having any claim on the schedule properties, inform within 15 days of publication of this notice in writing to me in the below address or to my client. Failing which it will be treated as No objection from any one over the title, Possession of my client over the schedule properties and there are no disputes/any Claims over the schedule properties and my client will offer the schedule properties as security for the loan to SBI, Main Branch, Kakinada and will create mortgage over the schedule properties.

SCHEDULE (D0C.NO.2849/2021)

East Godavari District, Rangampeta Mandal, Peddapuram Sub Registry, Vadisaleru Panchayat, Vadisaleru Village, Re Survey Number 158/2 an extent of Ac.0-49 cents out of Ac.3.85 cents and an extent of Ac.0-31 cents out of Ac.1-53 cents in Re Survey Number 158/1, and total extent of property of an extent of Ac.0-80 cents situated with in the following boundaries.

East : Land of Pendyala Venkata Rao
South : Cheruvu
West : Land purchased by Manvi Dairy and Milk Products private Limited.
North : Land purchased by Manvi Dairy and Milk Products private Limited With all easmentary rights.

SCHEDULE (D0C.NO.2850/2021)

East Godavari District, Rangampeta Mandal, Peddapuram Sub Registry, Vadisaleru Panchayat, Vadisaleru Village, Re Survey Number 158/2 an extent of Ac.2-40 cents out of Ac.3.85 cents and an extent of Ac.1-10 cents out of Ac.1-53 cents in Re Survey Number 158/1, and total extent of property of an extent of Ac.3-50 cents situated with in the following boundaries.

East : Land of Pendyala Venkata Rao
South : Land purchased by Manvi Dairy and Milk Products private Limited
West : Land purchased by Manvi Dairy and Milk Products private Limited.
North : Land purchased by Manvi Dairy and Milk Products private Limited

G.V.L. NARASIMHAM, Advocate, D.No.51-10-40/1, Puramvari Street, Jgannaickpur, Kakinada - 533 002, Cell: 9848073538

గ్రామపంచాయితీ కార్యాలయం, మొగలికుదురు
మామిడికుదురు మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

రి.క.నెం. /2023 తేది.16-05-2023

టెండరు ప్రకటన

డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, మొగలికుదురు గ్రామ పంచాయితీకి 2023-24 సం॥మునకు ఈక్రింది షెడ్యూలు దాఖలా సామాగ్రి సప్లై చేయుటకు సీలు వేసిన టెండర్లు ఈక్రింది సంతకం చేసిన వారిచే **ది.19-06-2023 తేదీ సోమవారం మధ్యాహ్నం 12:00 గం॥లకు** అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. టెండర్లకు డిపాజిట్ షెడ్యూల్‌లో చూపిన విధముగా రుసుము చెల్లించి టెండరు దాఖలు చేయవలెను.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1.	2023-24 సం॥మునకు ముగ్గు, బ్లీచింగు, ఫినాయిలు మరియు పారిశుద్ధ్య పరికరములు సరఫరా	500-00
2.	2023-24 సం॥మునకు చేతి పైపులు విడిభాగములు, కుళాయి విడిభాగములు సరఫరా (R.W.S. C.P.W.S. సామాగ్రి)	500-00
3.	2023-24 సం॥మునకు స్టేషనరీ, బుక్స్ & ఫారమ్స్ సరఫరా	500-00
4.	2023-24 సం॥మునకు వీధి లైట్లు కొత్తవి మరియు విడి భాగములు	500-00

నోట్: గ్రామపంచాయతీ నిధులననుసరించి చెల్లింపులు చేయబడును.
షరతులు: ప్రజా ఆరోగ్య సామాగ్రి డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రభుత్వం వారు ఆమోదించిన రేట్లకు లోబడి సరుకు సరఫరా చేయవలెను.

శ్రీమతి కడి అరుణ కుమారి శ్రీనివాస్, సర్పంచ్, గ్రామపంచాయితీ, మొగలికుదురు
సం/- **పి.వి.ఎస్.వి.ప్రసాద్**, పంచాయితి కార్యదర్శి, మొగలికుదురు

గ్రామపంచాయితీ కార్యాలయం, గెద్దాడ
మామిడికుదురు మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

రి.క.నెం. /2023 తేది.16-05-2023

టెండరు ప్రకటన

డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, గెద్దాడ గ్రామ పంచాయితీకి 2023-24 సం॥మునకు ఈక్రింది షెడ్యూలు దాఖలా సామాగ్రి సప్లై చేయుటకు సీలు వేసిన టెండర్లు ఈక్రింది సంతకం చేసిన వారిచే **ది.19-06-2023 తేదీ సోమవారం మధ్యాహ్నం 02:00 గం॥లకు** అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. టెండర్లకు డిపాజిట్ షెడ్యూల్‌లో చూపిన విధముగా రుసుము చెల్లించి టెండరు దాఖలు చేయవలెను.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1.	2023-24 సం॥మునకు ముగ్గు, బ్లీచింగు, ఫినాయిలు మరియు పారిశుద్ధ్య పరికరములు సరఫరా	500-00
2.	2023-24 సం॥మునకు చేతి పైపులు విడిభాగములు, కుళాయి విడిభాగములు సరఫరా (R.W.S. C.P.W.S. సామాగ్రి)	500-00
3.	2023-24 సం॥మునకు స్టేషనరీ, బుక్స్ & ఫారమ్స్ సరఫరా	500-00
4.	2023-24 సం॥మునకు వీధి లైట్లు కొత్తవి మరియు విడి భాగములు	500-00

నోట్: గ్రామపంచాయతీ నిధులననుసరించి చెల్లింపులు చేయబడును.
షరతులు: ప్రజా ఆరోగ్య సామాగ్రి డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రభుత్వం వారు ఆమోదించిన రేట్లకు లోబడి సరుకు సరఫరా చేయవలెను.

శ్రీమతి గుబ్బల గీతాభవాని నాగరాజు, సర్పంచ్, గ్రామపంచాయితీ, గెద్దాడ
సం/- **పి.వి.ఎస్.వి.ప్రసాద్**, పంచాయితి కార్యదర్శి, గెద్దాడ